# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 26 | జులై | 2024 ◆ పేజీలు : 6




# పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులు చేపట్టాలి



## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 25, ప్రజాజ్యోతి*

పెద్దవాగు ప్రాజెక్ట్ ఆనకట్ట మరమ్మత్తు పనులు సత్వరమే చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు ఈ వానా కాలం సీజన్ లోనే రైతులకు సాగునీరు పంటలకు అందే విధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని మరమ్మత్తులు కోసం ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాలు తాత్కాలిక పనుల కోసం బండ్ ఫార్మేషన్ మరియు అప్రోచ్ కెనాల్ పనులు కోసం మూడున్నర కోట్ల తో

మిగతా 2 లో...




## రెండో ప్రమాద హెచ్చరిక జారీ

## మళ్లీ పెరుగుతున్న...

# గోదావరి వరద

- ఎగువ వర్షాలకు క్రమేపి పెరుగుతున్న గోదారి
- గురువారం నాటికి 48 అడుగుల స్థాయికి చేరిన వరద
- ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు
- జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం
- భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

2 లో..



## ఏసీబీకి చిక్కిన...

# అవినీతి తిమింగలం

- ఓ మహిళ తరపున పిటిషనర్ వద్ద నుండి రూ.20 వేలు డిమాండ్
- డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- ఎస్ఐని ఏసీబీ కోర్టుకు తరలించనున్న ఏసీబీ అధికారులు

*పాల్వంచ, జులై 25, ప్రజాజ్యోతి:*

ప్రభుత్వ అధికారులు వారికి వచ్చే జీతం చాలదని బాధితుల వద్ద నుండి లంచం పేరుతో అడ్డగోలుగా దోచుకోవడం మనం ఎక్కడో ఒక దగ్గర చూస్తూనే ఉన్నాం. ఏసీబీ అధికారులు ప్రజలను ఎంత చైతన్యవంతం చేసినప్పటికీ అధికారులు మాత్రం లంచాలను తీసుకోవడం మాత్రం మరవడం లేదు. ఇదే తరహాలో పాల్వంచ పట్టణ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బాణాల రాము ఓ బాధితురాలి సిరపు శ్రావణి తరపున పిటిషనర్ లక్ష్మారెడ్డి వద్దనుంచి రూ. 20వేలు తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎస్పి వై. రమేష్ ఆధ్వర్యంలోని టీమ్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ మాట్లాడుతూ..పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 286/24 సిరపు శ్రావణి ఫిర్యాదు మేరకు కోర్ట్ నుంచి ఆదేశాలు రావడం నమోదు చేసినట్టు తెలిపారు. ఆ కేసులో ముద్దాయిలుగా ఉన్న ఐదుగురు వ్యక్తులు సిరపు శ్రావణిని బెదిరించడంతో మరలా పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఫిర్యాదులో ఉన్న

2 లో...



# పేలిన తూటా..?

- అలజడితో ఉలిక్కిపడ్డ ఏజెన్సీ..!
- సరిహద్దు అడవుల్లో ఎదురుకాల్పులు
- ఒక మావోయిస్టు మృతి.?

గుండాల, జులై 25, ప్రజాజ్యోతి:

ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఏజెన్సీలో అలజడి మొదలైందని గురువారం తెల్లవారుజామున జరిగిన సంఘటన ద్వారా స్పష్టమవుతుంది. ఈ ఘటన ఏజెన్సీ ప్రాంతాన్ని ఉలిక్కిపడేలా చేసిందనే చెప్పొచ్చు. ఉమ్మడి వరంగల్ – ఖమ్మం సరిహద్దు తాడ్వాయి మండలం గుండాల మండల సరిహద్దు ప్రాంతమైన లవ్వాల బంధాల దామారతోగు సరిహద్దు గ్రామాల అడవుల్లో ఎదురుకాల్పులు కలకలం రేపాయి. ఈ కాల్పుల్లో భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్ధారం గ్రామానికి చెందిన నల్లమూరు అశోక్ అలియాస్ వీరేందర్ మృతి చెందినట్లు తెలుస్తుంది. గత కొన్ని ఏళ్లుగా నిశ్శబ్దంగా ఉన్న అడవి ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. నాలుగు సంవత్సరాలుగా ఎలాంటి ఎన్ కౌంటర్, ఎదురు కాల్పులు లేకుండా ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న అడవి ప్రాంతం మావోయిస్టులు, పోలీసులకు జరిగిన ఎదురు కాల్పులతో ఏజెన్సీలో అలజడి మొదలైందని చెప్పాలి. చత్తీస్గడ్, ఒరిస్సా అడవుల్లో జరుగుతున్న ఎన్ కౌంటర్లు, ఎదురు కాల్పులు నాలుగు సంవత్సరాల తర్వాత తెలంగాణకు తిరిగి మొదలయ్యాయి.

# పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)



ఎస్టిమేట్స్ సిద్ధం చేసిన ఇరిగేషన్ అధికారులు. పెద్దవాగు ప్రాజెక్ట్ తాత్కాలిక మరమ్మత్తులు కోసం నిధులు మంజూరు చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన మంత్రి తుమ్మల ,నిధులు మంజూరు చేయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. అతి భారీ వర్షం వరదల తో పెద్ద వాగు ప్రాజెక్ట్ ఆనకట్ట కు గండ్లు పడగా అరటీఎంసీ నీరు ఖాళీ అయింది. ఈ సీజన్ లోనే ప్రాజెక్ట్ ఆయకట్టు కింద పంటలు సాగు కోసం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి సాగునీరు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి తుమ్మల స్పష్టం చేసారు. నిధులు మంజూరు చేయించే భాధ్యత నాది రైతులకు సాగు నీటి కష్టాలు రాకుండా చూడాలని కోరారు. పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులు కోసం సాయం అందించడం లో వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

(మొదటి పేజీ తరువాయి...)

5 గురు వ్యక్తులను అరెస్ట్ చేసి ఛార్జ్ షీట్ ఫైల్ చేసేందుకు బాధితురాలి వద్ద నుంచి ఎస్ఐ బాణాల రాము రూ. 20 వేలు డిమాండ్ చేసినట్టు తెలిపారు. దింతో బాధితురాలు సిరపు శ్రావణి తరపున న్యాయవాది లక్ష్మారెడ్డి ఏసీబిని ఆశ్రయించగా లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎవరు లంచం ఇవ్వవద్దని, ఏ ఉద్యోగి అయినా లంచం 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఏసీబీకి ఫిర్యాదు చేస్తే బాధితుల పనులు ఏసీబీ చూసుకుంటుందన్నారు. బాధితుల వద్ద నుండి ఫిర్యాదులు రాగానే ఏసీబీ టీమ్ వెంటనే చర్యలు చేపడుతుందని బాధితుల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఐ బాణాల రామును ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబి టీమ్ శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ...

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో / భద్రాచలం, జులై 25, ప్రజాజ్యోతి :*



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకారంగా గోదావరి పరివాహక ప్రాంతంలో వరద ప్రవాహం క్రమేపి పెరుగుతూ వస్తున్నదని ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణం వద్ద 25.07.24 మధ్యాహ్నం 1:10 గంటలకు నీటి ప్రవాహం 48 అడుగుల స్థాయికి చేరుకోవడంతో రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. అధికార యంత్రాంగం, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలు ఇళ్ళ నుండి బయటకి రావొద్దని, అత్యవసర సేవలకు కంట్రోల్ రూము నంబర్లు కు కాల్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐ ను సందర్శించిన కలెక్టర్





*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 25, ప్రజాజ్యోతి :*

ప్రభుత్వ ఐ.టి.ఐ. ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించినారు . వారు ఐ.టి.ఐ లోని ప్రతి లాబ్ ను, క్లాస్ రూమ్ ను, ఆఫీసు రూమ్ ను పరిశీలించినారు. ఇక్కడ పనిచేయుచున్న స్టాప్ వివరాలు వారు చేయుచున్న పని గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఐ.టి.ఐ. కొత్తగూడెం కు కావలసిన వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో పనిచేయుచున్న ప్రతి స్టాఫ్ మెంబర్ అవగాహన పెంచుకొని పిల్లల కు మార్గదర్శకులుగా మెలగాలని, వారి ఉన్నతస్థితికిబాటలు వేయాలని తెలియజేసినారు. ఈ సంస్థ యందు స్టాప్ కొరత ఉన్నదని ముఖ్యముగా టెక్నికల్ స్టాఫ్ మరియు ఆఫీసు సబార్డినేట్స్ కొరతఉన్నదని త్వరలో కాలీగా ఉన్న ఆఫీసు సబార్డినేట్స్ పోస్ట్ భర్తీ చేస్తామని హామీ ఇచ్చినారు. అలాగే విధ్యార్ధినీ విధ్యార్థుల ప్రాక్టికల్స్ గురించి రా మెటీరియల్ మరియు ఫర్నీచర్ కూడా దశల వారీగా కొరతతీరుస్తామని తెలియజేసినారు. త్వరలోనే సంస్థ కు సరిపడా కంప్యూటర్స్ ను అందజేస్తామని తెలియజేసినారు. ప్రతి విద్యార్ధినీ విద్యార్థులకు పుస్తకాలు కొరత లేకుండా అందజేయవలసినదిగా ఆదేశించినారు. ప్రభుత్వ ఐ.టి.ఐ. కొత్తగూడెం కు కాంపౌండ్ వాల్ చాలా ఎత్తు తక్కువగా ఉన్నదని, కావున ఉన్నకాంపౌండ్ వాల్ పై "పై" షేప్ లో ఇనుప ముళ్లతీగ ఏర్పాటుకు సరియైన ప్రతిపాదనలు తయారు చేసి పంపవలసినదిగా ఆదేశించినారు. అదేవిధముగా సంస్థ లోని ప్రతి లాబ్స్, క్లాస్ రూమ్స్, ఆఫీసు, ఆవరణ మరియు పరిసరాలనుపరిశుభ్రముగా ఉంచుకొన వలసినదిగా ఆదేశించినారు. టాటా టెక్నాలజీ సంస్థ తో టై అప్ అయి అడ్వాన్స్డ్ టెక్నాలజి సెంటర్ (ఏ.టి.సి.) గా సెలెక్ట్ అయినప్రభుత్వ ఐ.టి.ఐ. కొత్తగూడెం నందు బిల్డింగ్స్ కట్టుటకు ప్రతిపాదించిన స్థలమును పరిశీలించి, ఈ స్థలముచాలా లోతు ప్రదేశములో ఉన్న కరణముగా ఏ.టి.సి. బిల్డింగ్స్ ను ఎత్తుగా ఉన్న ప్రదేశములో నిర్మించవలసినదిగా ఆదేశించినారు. ఎత్తైన ప్రదేశములో ఉండి, ఉపయోగములో లేని పాడుపడి రేకుల తో నిర్మించబడిన (4) రూముల షెడ్ ను నిర్మూలించి ఆ ప్రదేశములో ఏ.టి.సి. బిల్డింగ్స్ నిర్మిచవలసినదిగా ఏ.టి.సి. కొంట్రాక్టర్ని ఆదేశించినారు.

# మండల వ్యాప్తంగా రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు






**రాందాస్ నాయక్ ఆడియో గీతని ఆవిష్కరించిన లేళ్ల వెంకటరెడ్డి**

*జూలూరుపాడు, జులై 25, ప్రజా జ్యోతి*

వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ,మండలాధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాటను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు. బాణసంచ కాల్చి ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నున్న కృష్ణయ్య, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, లచ్చు నాయక్, మెంతుల కృష్ణ , మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, వేల్పుల నరసింహారావు, మిరియాల కిరణ్ కుమార్, ముత్తినేని నరసింహారావు, నవీన్ రాథోడ్, దేవరకొండ కిరణ్ కుమార్, చౌడం నరసింహారావు, ఆనగంటి లక్ష్మి, రాంబాబు , అనిత, చంద్రు నాయక్, లక్ష్మీనారాయణ తదితరులు హాజరయ్యారు.

**జె ఎస్ ఆర్ ఆధ్వర్యంలో పాపకొల్లు గ్రామంలో..**

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూలూరుపాడు మండలంలోని పాపకొల్లు శ్రీ ఉమాలింగేశ్వర స్వామి దేవస్థానం నందు మొక్కలను నాటి చాకలి ఐలమ్మ విగ్ర హం వద్ద ఏర్పాటు చేసిన రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను పురస్క రించుకుని రోకటి సురేష్ రామిశెట్టి రాంబాబు హాజరై కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు .

జన్మదిన వేడుకలలో సొసైటీ డైరెక్టర్ పాపిన్ని వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనార్టీ మాజీ మండల అధ్యక్షులు షేక్ సుభాని తాళ్లూరి అచ్చయ, తాళ్లూరి వీరయ్య , బాదావత్ సామ్య, బాదావత్ లక్ష్మణ్, లేగల నరసింహారావు, నిమ్మటూరి వెంకయ్య, ధరావత్ రవీంద్రబాబు, ధరావత్ నరసింహారావు, చౌడం శ్రీను, ఊడల శేషగిరి పులి బండ్ల లక్ష్మీనారాయణ, పాపిన్ని రమేష్ మాజీ ఉప సర్పంచ్ కంబాలపల్లి మహేష్, వట్టం ప్రసాద్, బట్టు నరసింహారావు, బలుగురి నరసింహారావు, ఎట్టి శివకుమార్, బట్టు అశోక్, జబ్బా రామధనం, బొర్రా రామస్వామి, షైక్ హుషెన్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పాపిన్ని మధుకిరణ్, లావుడ్యా మహేందర్, రామిశెట్టి6నరేందర్, రావుట్లా నరేష్ చారి, రాయి సాయి, గుమ్మడి హరి, పొగుల నరేష్ తాళ్లూరి శ్రీను రాయి నాగ రాజు తోట బాబు అభిమానులు పాల్గొన్నారు.

## ఏఐ టి యు స మహాసభ జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం

*జూలూరుపాడు, జులై 25, ప్రజాజ్యోతి :*



కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించి కార్మిక చట్టాలను ప్రైవేట్ పరం చేసి అంబానీ ఆదానీలకు ఊడిగం చేస్తున్నారని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య విమర్శించారు .ఈనెల 29న జూలూరుపాడులో ఆరవ మహాసభ విజయవంతం కోసం విస్తృతంగా ప్రచారము నిర్వహించారు ,చంద్రుగొండ, పాపకొల్లు, ఆటో అడ్డాల్లో మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ గా మార్పులు చేసి దేశంలో కార్మికులకు దేశ ప్రజలకు ఎలాంటి రక్షణ లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు హమాలి బిల్డింగ్ వర్కర్స్ గ్రామపంచాయతీ అంగన్వాడి ఆశ మిడ్ డే మీల్స్ సెకండ్ ఏఎన్ఎం సమస్యలను పరిష్కరించాలని ఈ నేపథ్యంలో జరగనున్న మండల మహాసభకు పెద్ద ఎత్తున కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు మాచర్ల శీను పిడుగు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు గార్లపాటి వీరభద్రం వల మల్ల సామేలు మల్కం వీరభద్రం, ఎస్కే బుడెన్ పాష నేలాల నవీన్ సాయిరాం కత్తి సాయి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వృక్షరోపణ్ అభియాన్ 2024

**ఇల్లందు, జులై 25, ప్రజాజ్యోతి:**



కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు భారత దేశ వ్యాప్తంగా బొగ్గు గనుల నందు వృక్షరోపన్ అభియాన్–2024, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం జేకే 5 ఓసిలో జరిగిన వేడుకల్లో ఏరియా జియం జాన్ ఆనంద్, ఇల్లందు యఫ్డిఓ కర్ణావత్ వెంకన్న, డియస్పి ఎన్. చంద్రభాను, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ యాదగిరి లు హాజరై మొక్కలను నాటారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ బొగ్గు రంగం ప్రతి సంవత్సరం తమ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచుతుందన్నారు. పర్యావరణం, సమాజం సమానంగా సున్నితంగా ఉండాలని పర్యావరణ సంరక్షణ, హోస్ట్ కమ్యూనిటీ యొక్క శ్రేయస్సు పై దృష్టిసారించడంతో అనేక స్థిరమైన అభివృద్ధి కార్యక్రమాలను తీసుకుంటుందని తెలిపారు. మైనింగ్ యొక్క పర్యావరణ పరిరక్షణలో భాగంగా సమీపంలో నివసించే ప్రజలకు సులభంగా జీవించడంతో పాటు మెరుగైన వాతావరణాన్ని అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. భారతీయ బొగ్గు రంగం యొక్క ప్రాముఖ్యత మెరుగుపరచడం లక్ష్యంగా పని చేస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు తవ్విన భూమి, ఓవర్ బర్డెన్ డంప్ ల మీద పర్యావరణం పునరుద్ధరణ, గనులు, చుట్టుపక్కల ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్, వృక్ష, జంతు జాలం పునరుద్ధరణ వంటి కార్యకలాపాల ద్వారా మైనింగ్ ప్రాంతాలు, చుట్టూ పక్కల పచ్చదనాన్ని మెరుగుపరచడం కొరకు బొగ్గు కంపెనీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. ఈ వృక్షరోపన్ అభియాన్ ప్రారంభించడం ద్వారా బొగ్గు కంపెనీలు హరితీకరణ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నాయని తెలిపారు. సింగరేణి సంస్థ ఇప్పటి వరకు 7 కోట్ల మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తుందని తెలిపారు. అనంతరం పరిసర ప్రాంత ప్రజలు, పాఠశాల విద్యార్థులకు పండ్ల మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, పర్యావరణం ధనుంజయ రెడ్డి, అధికారుల అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, అధికారులు కిషన్, వెంకటేశ్వర్లు, అంజి రెడ్డి, శివ కుమార్, సుధాకర్, సాయి స్వరూప్, పాల్గొన్నారు.

# శిక్షా సప్తాహ్ లో భిన్నత్వంలో ఏకత్వం

**టేకులపల్లి, జూలై 25, ప్రజాజ్యోతి:**

శిక్షా సప్తాహ్ లో భిన్నత్వంలో ఏకత్వమని గెజిటెడ్ హెచ్ యం మంగీలాల్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యాశాఖల సంయుక్త పిలుపుమేరకుశిక్ష సప్తహ్ లో భాగంగా గురువారం బొమ్మనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కల్చరల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 29 వరకు జరగనున్న ఈ శిక్ష సప్తాహ్లో భాగంగా ప్రతిరోజు జరిగేకార్యక్రమంలో జాతీయవిద్యావిధానం అమలులోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర విద్యా శాఖలు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ కల్చరల్ డే నిర్వహించడం జరిగింది. విద్యార్థులు జాతీయ సమైక్యతను చాటి చెప్పే విధంగా విభిన్న వస్త్ర అలంకరణలు, జాతీయ నాయకుల వేషధారణల తో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు భవాని, వివో రోజా, అసిస్టెంట్ టీచర్ పద్మ, సీఆర్పీ అబ్బయ్య, ఐఆర్పీ టీచర్ నీరజ, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, విజయ, వాలంటీర్ శారద, పేరెంట్స్ నవగణ్య, సారిక, నవ్యశ్రీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈతవాగు పై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి

### ప్రజల ప్రాణాలను కాపాడండి

### ఆర్డీవో కి వినతిపత్రం అందజేత

**చర్ల, జులై 25, ప్రజాజ్యోతి:**

మండలం కేంద్రంలో భద్రాచలం ఆర్డిఓ దామోదర్ వరద బాధితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారికి కేటాయించిన కేంద్రాలలో ఉండాలని, ముంపు బాధితులకు సౌకర్యాలను పరిశీలించిన అధికారి. చర్ల మండల పర్యటనలో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ చర్ల సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు ఈత వాగు పై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని, ఈత వాగు వంతెన పై వస్తున్న వరదల వలన ఈ పరిధిలో ఉన్న ఏడు పంచాయతీల ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నదని తెలిపారు. కొత్తపల్లి , లింగాపురం, గోంపల్లి, కొత్తూరు ,ఆనంద కాలనీ, మొగళ్ళ పల్లి ,కత్తి గ్రామాల ప్రజలు కొద్దిపాటి వర్షానికి ఈత వాగుపై నీరు ఎక్కువ చేరి చదువుకునే విద్యార్థులకు, వృద్ధులకు, పాదాచరులకు , వాహనదారులకు,హాస్పటల్ కు రావడానికి, వ్యవసాయ పనులకు పోయే కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అనేకసార్లు మంత్రులకు ,ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చి ఆందోళన చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని లింగాపురం పంచాయతీలో ఉన్న ఈతవాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించి రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని వినతి పత్రం ఇచ్చారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. వై .ఎల్ .నాయకుడు కారం సురేష్, శ్యాంసుందర్ ,సాంబ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# డివై సియంఓ ను కలిసిన గోచికొండ

**ఇల్లందు, జులై 25, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా వైద్యశాల డివై సియంఓగా బాధ్యతలు స్వీకరించిన డా. జీవి. నరసింహారావును గురువారం ఐఎన్టీయూసీ కోర్ కమిటీ సభ్యుడు, మాజీ ఇల్లందు ఉపాధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ రే టెక్నీషియన్ పి. కృష్ణమూర్తి, డి. హనుమంతు, అంబులెన్స్ డ్రైవర్లు సమ్మయ్య, తిరుమలరావు పాల్గొన్నారు.



# పార్కును పరిశీలించిన ఇల్లందు చైర్మన్, కమిషనర్



**ఇల్లందు, జులై 25, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మాణం అవుతున్న ఆర్ అండ్ ఆర్ కాలనీ పార్కును గురువారం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు, కమిషనర్ యాదగిరిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో ఇల్లందు ఆర్ అండ్ ఆర్ కాలనీ పార్క్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణానికే తలమానికంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ పార్కు ఉండబోతుందని తెలిపారు. పిల్లలకు ఆటవస్తులు, పెద్దలకు చక్కటి వాతావరణం, మొక్కలు, సెల్ఫీ స్పాట్, వాటర్ ఫౌంటెన్, మొదలగు అనేక సదుపాయాలు పార్కులో ఉండనున్నాయని పేర్కొన్నారు. అతి త్వరలో జిల్లా మంత్రులు, ఇల్లందు ఎమ్మెల్యేచే పార్కులు ప్రారంభించి ప్రజలకి అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. పార్కు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ, మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, డిఈ నవీన్, ఏఈ కుమార్ స్వామి, వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహర్ తదితరులు పాల్గొన్నారు.

# శివశక్తి దండు సారయ్య ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు

### -పాల్గొన్న మడత

### -జాతర వేడుకల్లో భారీగా కదిలిన మహిళలు



**ఇల్లందు, జులై 25, ప్రజాజ్యోతి:**

పట్టణంలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీలో శివశక్తి దండు సారయ్య (సారిక) ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాల వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆషాడమాస బోనాల వేడుకలకు ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పాల్గొని ఇల్లందు పట్టణ ప్రజలు సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ ఈ సందర్భంగా శివశక్తి దండు సారయ్య (సారిక) మాట్లాడుతూ ఇల్లందు పట్టణ ప్రజలకు ఆషాఢ, శ్రావణ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను అమ్మవారు చల్లగా చూడాలని వేడుకున్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ నుంచి పట్టణంలోని పురవీధుల మీదుగా ఊరేగింపుతో బోనాలను తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట సీతారామయ్య, నాయకులు చుంచు రమేష్ బాబు, కాకాని వెంకట రమణ, పెద్ది శ్రీనివాస రావు, జరాబన మురళీ, ఏక్తా హౌస్ మడత టీమ్ సభ్యులు, మడత అభిమానులు, ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



# గేదె హల్ చల్

## ఆరుగురికి గాయాలు





**టేకులపల్లి, జూలై 25, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని ఏ కాలనీ తండా స్మశాన వాటిక వద్ద, సేవాలాల్ గుడి వద్ద రైతు కూలీలపై గురువారం గేదె హల్ చల్ చేసిదాడి చేసినఘటనజరిగింది. టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం రైతు కూలీలు పత్తి చేనులో కలుపు తీస్తుండగా హఠాత్తుగా నంద్యా తండాకు చెందిన హర్య్జ గేదె రోడ్డు పక్కన పొలంలో పనిచేసుకుంటున్న దారావత్ లక్ష్మణ్ అనే వ్యక్తిపై దాడి చేయగా ముక్కుకు తీవ్ర గాయాలతో పాటు చేయి విరిగింది. ధరవాత్ చందు అనేమరోకరికి ఎడమ చేయి విరిగి తీవ్ర గాయం కాగా స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కొత్తగూడెం ఏరియాహాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారన్నారు. అలాగేగుగులోత్ నంకు, గుగులోత్ రాధ, కోక్యతండాకు చెందిన నంద్యాలకు స్వల్పగాయాలయ్యాని తెలిపారు. సీఐ తాటిపాముల సురేష్ చాకచక్యంగా తన సిబ్బంది రవి, భాస్కర్, రమేష్, ప్రజాజ్యోతి రిపోర్టర్ జయంత్ కుమార్, డోజర్ బాదావత్ మాన్సింగ్, నరేష్, మరి కొందరు స్థానికుల సహాయంతో ఆ గేదెను బంధించడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

## - యూనియన్ ఆవిర్భావ దినోత్సవ సభలో రాష్ట్ర అధ్యక్షుడు కేవీ



**పాల్వంచ, జూలై 25, ప్రజాజ్యోతి :** విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం సమస్యల సాధన కోసం కృషి చేయడమే యూనియన్ లక్ష్యమని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 142 రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రామారావు అన్నారు. స్థానిక ఏ కాలనీలోని యూనియన్ ప్రాంతీయ కార్యాలయంలో 12వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగాకేక్ కట్ చేసి, స్వీట్లుపంపిణీచేశారు. తొలుత ప్లాంట్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రామారావు మాట్లాడుతూ..జీవో నెంబర్ 06 ను రద్దు చేస్తూ జెన్ కో లో కారుణ్య నియామకాలను తిరిగి పునరుద్ధరించడంలో కీలక పాత్ర తమ యూనియన్ నే పోషించిందని గుర్తు చేశారు. యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారి, సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, నాగభూషణం, ఎర్రగడ్డ ప్రసాద్, కోటేశ్వరరావు, వేణు, నాగ శ్రీనివాస్, పివి నారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 26వ రోజుకు చేరిన 108రోజుల పాషా దీక్ష



**ఆళ్ళపల్లి, జులై25, ప్రజాజ్యోతి :** ఓల్డ్ పెన్షన్ స్కీం ,టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఎస్జిటిలకు హక్కు కోసం 108 రోజులపాటు చేస్తున్న ఫలహారదీక్ష 25వరోజులు విజయవంతంగాపూర్తిచేసుకొని నేడు 26వ రోజుకు చేరుతుందని ఎంపీపీ ఎస్ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషా తెలిపారు. దీక్షకు అన్ని వర్గాల మద్దతు లభిస్తుందని 108 రోజులు పూర్తయ్యే లోపల మా న్యాయ పరమైన డిమాండ్ కి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించాలని వారు కోరారు.

# జీవకోటి మనుగడకు హరిత వికాసం : జిఎం



**మణుగూరు రూరల్, జూలై 25 ప్రజాజ్యోతి:** వృక్షారోపన్ అభియాన్-2024ను మినిస్ట్రీ ఆఫ్ కోల్, మినిస్టర్ శ్రీ జి.కిషన్ రెడ్డి కోల్ & మైన్స్ గురువారం బీ.సీ.సీ.ఎల్ ధన్బాద్ ఝార్ఖండ్ లో ప్రారంభించారు. వారి ఆదేశంతో సింగరేణి అన్ని ఏరియాలలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఇచ్చిన ఆదేశంతో సింగరేణి చైర్మెన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం సూచన మేరకు సింగరేణి ఆధ్వర్యంలో ఈ మణుగూరు ఏరియా ఎం ఎన్ జి ఓసిల పరిసర ప్రాంతాలలో గురువారం నాడు వృక్షారోపన్ అభియాన్ (VA-2024) / వన మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. వృక్షారోపన్ అభియాన్ / వన మహోత్సవం - 2024 కార్యక్రమాన్ని తిలకించడానికి లైవ్ స్క్రీన్ లను మొక్కలు నాటే ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏరియా దుర్గం రామచందర్ సింగరేణి మరియు కాంట్రాక్ట్ కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... సకల జీవకోటి గతం, ప్రస్తుతం, భవిష్యత్తు హరిత వికాసంతో ముడిపడి ఉంది. మేలు చేసే మంచి నేస్తాలు. అవి అందించే అనేక రకాల సేవల్లో వాయు కాలుష్య నివారణ, విరివిగా వర్షపాతన్ని పెంచడం అతి ముఖ్యమైనవి. మనం పీల్చే గాలి కాలుష్యమైన కొద్ది మనం అనేక రకాల రుగ్మతల బారిన పడుతాము. అట్టి ప్రమాదము నుండి చెట్టు కాలుష్యభరిత వాయువును తాను పీల్చుకొని స్వచ్ఛమైన ప్రాణవాయువును మనకు అందిస్తుంది. ఇప్పటికే అధిక జనాభాతో భారీ ఎత్తున పట్టణీకరణ, పారిశ్రామికరణతో కాలుష్యం విపరీతంగా పెరిగిపోయి దేశ జనాభా అనేక రకాల వ్యాధులతో నానా అవస్తలు పడుతున్నారు. కాబట్టి కాలుష్యాన్ని హరించి స్వచ్ఛమైన ప్రాణ వాయువును పొందాలన్నా, విరివిగా వర్షాలు కురిసి త్రాగు నీటి, సాగు నీటి సమస్యలు తీరాలన్న ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా విరివిగా మొక్కలు నాటి చెట్లను పెంచాలి. సింగరేణి యాజమాన్యం సామాజిక బాధ్యత నిర్వాహణలో ఎప్పుడు ముందుంతుంది కాబట్టి ఆయా సందర్భాలను పట్టి అన్ని ఏరియాలలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించడంతో పాటు హరిత వికాసం యొక్క ఆవశ్యకత పట్ల సింగరేణియుల్లో, పరిసర గ్రామాల ప్రజలలో అనేక అవగాహన కార్యక్రమాలు చేబట్టడం జరుగుతుందన్నారు.. ఇక ముందు కూడా సమాజ హితం కోరి సింగరేణియులకు మరియు స్థానికులకు మరియు పరిసర గ్రామాల ప్రజలకు విరివిగా ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తూ వారిలో అవగాహన పెంచే కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తాము. ఈ కార్యక్రమంలో భాగంగా మణుగూరు ఏరియాలో ఇప్పటివరకు మొత్తంగా 22,000 మొక్కలు నాటడం జరిగింది అలాగే 5,500 మొక్కలు పంచడం జరిగింది. ఈ నిరంతర ప్రక్రియలో భాగంగా నేడు మణుగూరు ఏరియా ఉపరితల గని ప్రాంతంలోని ఖాళీ ప్రదేశం ఒకే రోజులో ఎంతో ఉత్సాహ భరిత వాతావరణంలో దాదాపు 1000 మొక్కలు నాతారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యులైన మణుగూరు ఎం ఆర్ ఓ రాఘవేంద్ర రెడ్డి, ఎం డి ఓ శ్రీనివాస్ రావు కి, సింగరేణియులకు, గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాల నాయకులకు మరియు కే ఎల్ పి మహాలక్ష్మి యాజమాన్యానికి, కాంట్రాక్ట్ కార్మికులకు జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అభినందనలు తెలియజేశారు. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఇతర ఉన్నత అధికారుల చేతుల మీదుగా కాంట్రాక్ట్ కార్మికులకు సపోటా, అంజీర, మామిడి, తదితర ఫ్రూట్ బెరింగ్ మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ఏస్ ఓ టూ జియం శ్యామ్ సుందర్, ఏజీ ఎం(సివిల్) వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కేపి యూ జి శ్రీ వీరభద్ర రావు, ప్రాజెక్ట్ అధికారి ఎం ఎన్ జి ఓసిశ్రీనివాసచారి, డి జి ఎం (ఐ ఈడి) వెంకట్ రావు, డి జి ఎం (పర్సనల్) ఎస్ రమేశ్, డి జి ఎం( పర్చేస్) శ్రీనివాస మూర్తి, మెడికల్ సూపరింటెండెంట్ శేషగిరి రావు, డి జి ఎం(ఫైనాన్స్) అనురాధా, ఏ ఐటీ యూ సి యూనియన్ నాయకులు సాయి ప్రకాష్, ఐ ఎన్ టి యూ సి నాయకులు వి. కృష్ణం రాజు, సి ఎం ఓ ఏ ఐ అధ్యక్షుడు శ్రీ కే కృష్ణమూర్తి, మేనేజర్ మణుగూరు ఓసి రాజేశ్వర రావు, సేఫ్టీ అధికారి భాస్కర్ రావు, బి అవినాష్, పర్యావరణ అధికారి జే శ్రీనివాస రావు, EE(సివిల్) ప్రవీణ్, ఐటీ మేనేజర్ సాయిల సురేశ్, ఇతర అధికారులు, ఫారెస్ట్ అధికారి కల్యాణ్, సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

## యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ





**జూలూరుపాడు, జులై 25, ప్రజాజ్యోతి** వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన్ని పురస్కరించుకొని జూలూరుపాడు యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూలూరుపాడు ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు,బెడ్ ప్యాకెట్లు అందజేశారు,అనంతరం జూలూరుపాడు అంబేద్కర్ సెంటర్ లో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు, మైనారిటీ నాయకులు షేక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్ ఎంతగానో కృషి చేస్తున్నారు , ఆయన ఆయురారోగ్యాలతో దేవుడు కృప ఎల్లప్పుడూ ఉండాలని యూత్ కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలా మైనారిటీ నాయకులు షేక్. షఫీ,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కల్లోజి దినేష్,నవీన్,అజేయ్,వంశీ,సమీర్,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు చేపట్టండి -ప్రజల ప్రాణాలు కాపాడండి



**చర్ల, జులై 25, ప్రజాజ్యోతి:** చర్లమండలంలో ఉన్న 26పంచాయతీలలో వెంటనే పారిశుద్ధ్యపనులు చేపట్టి వర్షాకాలసీజన్లో వచ్చే రోగాలనుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి కొండ కౌశిక్ తెలిపారు. చర్ల మండలం గల్లి, గల్లికి రోడ్డుమీద నీరు చేరి, బురద చేరి, రోడ్లు గ్రామాలు అధ్వానంగా ఉన్నాయి అని తెలిపారు . గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్లన దృష్టిలో ఉంచుకొని ప్రజలకు వచ్చే డెంగ్యూ ,మలేరియా, టైఫాయిడ్ ,వైరల్ ఫీవర్, వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలో భాగంగా ప్రతి పంచాయతీలలో గ్రామ, గ్రామాన వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ,ప్రజలకు వైద్యాన్ని, మందులను, అందుబాటులో వుంచి, ప్రజల ప్రాణాలు కాపాడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో దోమలను పెరగకుండా నివారణ చర్యలను చేపట్టాలని అన్నారు. ఈ మధ్యకాలంలో డెంగ్యూ జ్వరాలతో మరణాలు సంభవిస్తున్నాయని అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, వ్యాధులనుండి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు చెన్నం మోహన్ రావు, మెహముదా, లక్ష్మీ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల అటవీ గ్రామం ఎర్రబోరు లో వైద్య శిబిరం





**చర్ల, జులై 25, ప్రజాజ్యోతి:** ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న మారుమూల ప్రాంతమైన ఎర్రబోరు గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ దివ్య నయన. ఈ వైద్య శిబిరం గ్రామపంచాయతీ సెక్రెటరీ సహకారంతో ఏర్పాటు చేసి, ఈ శిబిరంలో 30 మంది సాధారణ వ్యాధులకు, నలుగురు జ్వర బాధితులకు పరీక్ష చేసి మలేరియా నిర్ధారణ చేసి చికిత్స చేయడం జరిగింది. డాక్టర్ దివ్య నయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా దోమతెరలు వాడాలని, దోమలు కుట్టకుండా సాయంత్రం సమయంలో ఫాగ్గింగ్ చేయాలని తెలిపారు. నీటి నిల్వలు లేకుండా యాంటీలార్వాలు తేమీఫోస్ ద్రావణాన్ని చల్లాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రికి పంపించాలని ఆదేశించారు. ప్రతి ఇంటి, ఇంటికి తిరిగి ఆప్యాయంగా పలకరిస్తూ రోగులకు వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ సత్యనారాయణ, హెచ్ ఈ ఓ బాబురావు, హెల్త్ సూపర్వైజర్ కనకదుర్గ ,హెల్త్ అసిస్టెంట్ వరప్రసాద్,కవిత,ఆశ కార్యకర్త భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పరిపాలన అధికారి అనారోగ్యంతో మృతి



**భద్రాచలం, జూలై 25, ప్రజాజ్యోతి**

ఐటీడీఏ భద్రాచలం కార్యాలయంలో పరిపాలన అధికారి గా పని చేయుచున్న పెందూర్ భీమ్ అనారోగ్య సమస్యలతో గురువారం నాడు మధ్యాహ్నం పరమపదించడం జరిగిందనీ ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. కొన్నిరోజులుగా ఆయన అనారోగ్య సమస్యలతో వైద్య సేవలు పొందుతున్నాడని గురువారం నాడు మధ్యాహ్నం హైదరాబాదులోని బసవతారకం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని ఆయన అన్నారు. పరిపాలన అధికారి భీమ్ మరణ వార్త తెలియగానే ఐటీడీఏ కార్యాలయంలోనీ యూనిట్ అధికారులు సిబ్బంది శోకసముద్రంలో మునిగిపోయి వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఏఐటియుసి సీనియర్ కార్యకర్త ముప్పారపు నాగేశ్వరరావు మృతి

**మణుగూరు రూరల్, జులై 25, ప్రజాజ్యోతి:**



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సీనియర్ కార్యకర్త ముప్పారపు నాగేశ్వరరావు గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. విషయం తెలియగానే సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి ,పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్ కే సర్వర్ ,ఏఐటియుసి మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ కోశాధికారి కొత్తపల్లి సీతారాములు తదితరులు హాజరై ఎర్ర జెండా కప్పి ,పూలమాలవేసి ముప్పారపు నాగేశ్వరరావు అమరహే అంటూ నినాదాలు చేసి. ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ అంటే, పార్టీ అన్న పరితపించే వాడని అన్ని కార్యక్రమంలో పాల్గొనే వాడని, అలాంటి కార్యకర్త మరణించడం బాధాకరమని, వారు ఎక్కడున్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు అన్నారు.

## తెలంగాణ ప్రజలను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చారామారావు



**చర్ల, జులై 25, ప్రజాజ్యోతి:**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల యావత్తును నిరాశపరిచినదని సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు అన్నారు. విభజన హామీలో భాగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటును తెలంగాణ ప్రజలు కోరుకుంటుంటే వాటికి నిధులు కేటాయించకుండా తెలంగాణ ప్రజల కు మొండి చేయి చూపిచ్చారని తెలిపారు. అన్నిరంగాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కీలకమైన ఉపాధి రంగలకు, నిరు పేద ప్రజల ఉపాధి కల్పనైన ఎన్ఆర్ఈజీఎస్ పథకాని కి, ఆహార సబ్సిడీ, రైతు ఎరువుల సబ్సిడీ పై భారీ కోతలు విధించారని పేర్కొన్నారు. గత ఏడాది బడ్జెట్ లో రైతు ,పేద, కూలీ ,నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేశారని తెలిపారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న బిజెపి మంత్రులు నోరు మెదపక పోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. కేంద్ర బడ్జెట్ కార్పోరేట్ కంపెనీలకు, లాభాలను తెచ్చే విధంగా ఉందని అన్నారు. ఈ బడ్జెట్ వలన పేద, మధ్యతరగతి ప్రజలకు ఎటువంటి ఉపయోగకరం లేదని తెలిపారు. తెలంగాణపై చిన్న చూపు సరైన పద్ధతి కాదని ,బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి తెలంగాణకి రావలసిన వాటా దక్కే విధంగా పోరాటం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కారం నరేష్, నరసింహారావు పాల్గొన్నారు.

## ఆజాద్ పేరిట మావోల లేఖ

**భద్రాచలం, జూలై 25, ప్రజాజ్యోతి**

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రి కొత్తగూడెం–అల్లూరి సీతారామ రాజు డివిజన్ పేరిట లేఖా విదుదల చేసిన ఆజాద్..దామరతోగు ఎన్కౌంటర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్.ఎల్.ఏలు పూర్తి బాధ్యత వహించాలి! ఎన్కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలే. పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో ఎన్కౌంటర్లను వెంటనే ఆపివేయాలి! తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో కుమ్మకై మావోయిస్టు పార్టీ నిర్మూలనకై కగార్ దాడిని తీవ్రతరం చేస్తూ నిరంతరం పోలీసులతో అడవులను జల్లెడ పడుతున్నాడు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల కాలంలో బూటకపు ఎన్కౌంటర్లు, ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజల కోసం పని చేస్తున్న విప్లవకారులను హత్యలు చేస్తున్నది. తెలంగాణలోని గుండాల మండలం, దామరతోగు అటవి ప్రాంతంలో గురవారం ఉదయం 6 గంటలకు జరిగిన ఎన్కౌంటర్ లో ములుగు జిల్లా, బుద్దారం గ్రామం కామ్రేడ్ నల్లమూరి అశోక్ అలియాస్ విజేంధర్ (34) అమరుడయ్యాడు. ఈ ఎన్కౌంటర్ ను ఖండిస్తున్నాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుంది. విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, కవులు, కళాకారులు ఈ ఎన్కౌంటర్ ను నిరసించండి అంటూ లేఖలో ప్రస్థావించిన మావోలు..



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు డివిజన్

పత్రిక ప్రకటన. తేది: 25-07-2024.

దామరతోగు ఎన్కౌంటర్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్.ఎల్.ఏలు పూర్తి బాధ్యత వహించాలి!

ఎన్కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలే. పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో ఎన్కౌంటర్లను వెంటనే ఆపివేయాలి!

తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో కుమ్మకై మావోయిస్టు పార్టీ నిర్మూలనకై కగార్ దాడిని తీవ్రతరం చేస్తూ నిరంతరం పోలీసులతో అడవులను జల్లెడ పడుతున్నాడు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల కాలంలో బూటకపు ఎన్కౌంటర్లు, ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజల కోసం పని చేస్తున్న విప్లవకారులను హత్యలు చేస్తున్నది.

తెలంగాణలోని గుండాల మండలం, దామరతోగు అటవి ప్రాంతంలో గురువారం ఉదయం 6 గంటలకు జరిగిన ఎన్కౌంటర్ లో ములుగు జిల్లా, బుద్దారం గ్రామం కామ్రేడ్ నల్లమూరి అశోక్ అలియాస్ విజేందర్ (34) అమరుడయ్యాడు.

ఈ ఎన్కౌంటర్ ను ఖండిస్తున్నాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించు కుంటుంది. విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, కవులు, కళాకారులు ఈ ఎన్కౌంటర్ ను నిరసించండి.

ఆజాద్,
కార్యదర్శి.

## శుచి, శుభ్రమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

### మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలి

### కుక్ కమిటీలకు అవగాహన కల్పించిన ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ



**భద్రాచలం, జూలై 25, ప్రజాజ్యోతి**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు మంచి పౌష్టికారమైన ఆహారము మెనూ ప్రకారం వంట చేసి వడ్డించే విధంగా సంబంధిత కుక్ కమిటీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. గురువారం గిరిజన భవనంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనీ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతోపాటు మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం నుంచి మధ్యాహ్నం, రాత్రి మంచి భోజనం అందించడానికి గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ ఆదేశానుసారం మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ప్రత్యేక సూచనలు మేరకు కుక్ ,కామాటీలకు వంటల తయారీపై మరియు పరిసరాల పరిశుభ్రత, వంట పాత్రల శుభ్రతపై ఒకరోజు శిక్షణ అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు వంటగదిని శుభ్రం చేసుకోవాలని అలాగే వంట పాత్రలను ఏరోజు కారోజు శుభ్రం చేసుకొని వంట చేసేటప్పుడు వ్యక్తిగత శుభ్రత పాటించి బియ్యము మరియు కూరగాయలు శుభ్రంగా కడిగి వంట చేసి పిల్లలకు సమయానుకూలంగా వడ్డించాలని అన్నారు. ఉదయం చేసిన ఆహారము మరల మధ్యాహ్నం గాని, సాయంత్రం గాని పిల్లలకు వడ్డించకూడదని, ఎప్పటికప్పుడు తాజాగా వంట చేసి పెట్టాలని అన్నారు. ఏటీడీవోలు, హెచ్ఎంలు సబ్జెక్ట్ టీచర్లు, హాస్టల్ వార్డెన్లు తప్పనిసరిగా కుక్, కామాటిలు చేస్తున్న వంటను తప్పనిసరిగా పరిశీలించాలని ఏమాత్రం అనుమానం వచ్చిన ఆ వంటను పిల్లలకు పెట్టకూడదని అలాగే ప్రతిరోజు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. అనంతరం వంటల తయారీ పరిసరాల పరిశుభ్రత గురించి హాస్టల్ వార్డెన్లు, వైద్య శాఖ సిబ్బంది కుక్ ,కామాటి లకు అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎడిఎంహెచ్ఓ రాజ్ కుమార్ ఏటీడీవోలు అశోక్ ,చంద్రమోహన్, రాధా ,హెచ్ఎంలు నరసింహారావు, అరుణకుమారి ,సుభద్ర నరేందర్, వార్డెన్లు లక్ష్మి ,అనిత వెంకట్ ,కరణ్ ,సర్వేశ్వరరావు, నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీసీ ఎం.ఎస్.కే మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతుల అభివృద్ధి



**బూర్గంపాడు , జులై 25, ప్రజాజ్యోతి**

మండల పరిధిలోని కొమ్ము నగిరి పేట గ్రామం లో మైరాడ సంస్థ వారు నిర్వహించేటటువంటి కార్యక్రమాల్లో భాగంగా రైతులకు లబ్ధి చేకూరే ప్రక్రియ చేపట్టడం జరిగింది. దీనికి ఐటిసి ఎంఎస్కే వారి ఆర్థిక సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా బూర్గంపాడు మండలంలోని నకిరపేట గ్రామానికి చెందిన మడకం స్వప్న అనే రైతు తన మూడు ఎకరాల పొలంలో వరి సాగును డ్రమ్ సీడ్ ద్వారా సాగు చేసుకోవడం జరుగుతుంది. ఈ డ్రమ్ సీడ్ విధానం ద్వారా రైతులకు సుమారు 5000 నుంచి 7000 వరకు అదనపు ఆదాయం వస్తుంది అలాగే నీటి ఎద్దడి ఉన్నా కూడా అధిగమించే విధంగా ఉంటుంది కూలీల కొరతనుంచి కూడా రైతులకు ఉపశమనం పొందేలా ఉంటుందని మైరాడ అధికారి బి మురళీకృష్ణ రైతులకు విశ్లేషించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచల మైరాడ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అజయ్, ఐటిసి ఎం ఎస్ కే అధికారిని గీత ,తదితర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు నాలుగు బంగారు పతకాలు



**భద్రాచలం, జూలై 25, ప్రజాజ్యోతి**

ఈనెల 21 నుండి 25 వరకు మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన గాలి రామ్మోహన్రావు అనే 72 సంవత్సరాల క్రీడాకారుడు 4 బంగారు పతకాలు సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బెంచ్ ప్రెస్ పోటీలలో 105 కేజీల విభాగంలో 80కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించారు.,స్క్వాట్స్ 105కేజీల విభాగంలో 100కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించారు. డెడ్ లిఫ్ట్ 105 కేజీలవిభాగంలో 130కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించారు. అంతేకాకుండా పవర్ లిఫ్టింగ్ అంటే (బెంచ్ ప్రెస్,,స్క్వాట్,డెడ్ లిఫ్ట్) ఈమూడు కలిపితే పవర్ లిఫ్టింగ్ దీనిలో కూడా టోటల్ గా 310కేజీల బరువు ఎత్తి బంగారు పతకం సాధించడం జరిగింది. గతంలో కూడా గాలి రామ్మోహన్రావు ఎన్నో జాతీయ స్థాయి పోటీలలో బంగారు పథకాలు సాధించడం జరిగింది.అంతేకాకుండా పోయిన సంవత్సరం విజయనగరం రాజాంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో నేషనల్ రికార్డును తిరగ రాయడం జరిగింది. అప్పుడు ఆయన 70కేజీలు చేసి రికార్డు తిరగరాయగా మళ్లీ ఆయన 70కేజీల రికార్డును ఇప్పుడు 80కేజీలు చేసి మళ్లీ కొత్త రికార్డును తిరగరాశారు. ఈ సందర్భంగా గాలి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఈ విజయం భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి ఇచ్చిన కటోర శిక్షణ వలనే సాధ్యమైందని తెలిపారు. గెలుపొందిన గాలి రామ్మోహన్రావును పవర్ లిఫ్టింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేష్ , పట్టణంలోని క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి అసోసియేషన్ సభ్యులు, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు నేషనల్ పవర్ లిఫ్టర్ మహంతి వెంకటకృష్ణాజి , పట్టణ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, మరియు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందించడం జరిగింది.

# సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండండి : డాక్టర్ రేవంత్



**ఆళ్ళపల్లి, జులై 25, ప్రజాజ్యోతి**

ఆళ్ళపల్లి మండలపరిధిలో మార్కోడు పంచాయతీ లో గల ఎస్సీ కాలనీ లో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో కాలనీ వాసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. వాతావరణ మార్పు వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు చూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, వైద్య సిబ్బంది, శ్రీధర్, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**ములకలపల్లి, జూలై 25, ప్రజాజ్యోతి:**



మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామం, అంబేద్కర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ కనకం నాని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం అంబేద్కర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో కాలనీ వాసుల సహకారం తో సేకరించిన 10 వేలు రూపాయలను నాని భార్య బేబీ షామిలికి యూత్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కనకం రవి, కనకం శ్రీను, కౌలూరి ప్రసాద్, కనకం రాము, తాండ్ర సమ్మయ్య , కనకం రాములు, బండ్ల సుధాకర్, గద్దల కృష్ణ, నందిపాటి సాయి, బండ్ల గోపి, కౌలూరి హరీష్, పిడియాల నరేష్, కనకం వాసు, యాత్ర దుర్గారావు, పాల్గొన్నారు.

# వైరా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన దొండపాటి వాసు






**జూలూరుపాడు, జులై 25, ప్రజాజ్యోతి**

జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన దొండపాటి వాసు (శ్రీనివాస్) గురువారం హైదరాబాదులో వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి, మిఠాయిలు తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైరా నియోజక వర్గంలో తొలిసారి పోటీ చేసిన మాలోతు రాందాస్ నాయక్ ఓట్ల మెజారిటీలో చరిత్ర సృష్టించారని, రాందాస్ నాయక్ సాధించిన మెజారిటీ వైరా నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక, వైరా ఎమ్మెల్యే మాజోత్ రాందాస్ నాయక్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని, అందేవిధంగా వైరా నియోజకవర్గ పోడు రైతుల సమస్యల ను తీర్చడంలో ముందున్నారని ప్రశంసించారు.

# తెలంగాణ ప్రభుత్వానిది పేదల అభ్యున్నతి బడ్జెట్

## తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదేం వీరయ్య

**భద్రాచలం, జూలై 25, ప్రజాజ్యోతి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదల అభ్యున్నతి బడ్జెట్ అని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పొదెం వీరయ్య ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. రూ.2 లక్షల 91వేల 159 కోట్లతో తెలంగాణ బడ్జెట్ కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. తెలంగాణ బడ్జెట్ 2024- 25 డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గురువారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టారని, ఈ ఏడాది ఫిబ్రవరిలో రూ.2.75 లక్షలతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 10 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందిస్తామని ప్రభుత్వం తెలిపిందన్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీలో ఉన్న 1672 చికిత్సలలో 1375 చికిత్సలకు ప్యాకేజీ ధరలను సగటున 20 శాతానికి పెంచారని వీరయ్య గారు వెల్లడించారు. ఇందులో 163 వ్యాధులను కొత్తగా చేర్చారని, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగిన డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును జారీ చేసే విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్టుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించటం అభినందనీయమన్నారు. త్వరలోనే ఈఎస్టీ ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. వైద్య ఆరోగ్యశాఖకు ఈ బడ్జెట్ లో రూ.11,468 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు, హైద్రాబాద్ రింగ్ రోడ్డుతో పాటు రీజినల్ రింగ్ రోడ్ కు రూ. 1,525 కోట్లు, పాతబస్తీలో మెట్రో విస్తరణకు రూ. 500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైల్ ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్ కు రూ. 50కోట్లు, జీహెచ్ఎంసీలో మౌలిక వసతులకు రూ. 3,065 కోట్లు, హెచ్ఎండీఏలో కూడా మౌలిక వసతుల కోసం రూ.500 కోట్లను, మెట్రో వాటర్ వర్క్స్ కు రూ.3,385 కోట్లు, హైడ్రా సంస్థకు రూ. 200 కోట్లు, హైద్రాబాద్ నగర అభివృద్ధికి రూ. 10 వేల కోట్లు, విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణకు రూ. 100కోట్లు కేటాయించినట్లు వీరయ్య గారు వెల్లడించారు. రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకానికి రూ. 723 కోట్లు కేటాయించినట్లు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.723 కోట్లను కేటాయించిందని పేర్కొన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్ ను అందిస్తామని హామీ ఇచ్చిందని, ఈ పథకానికి ప్రభుత్వం రూ. 2,418 కోట్లను కేటాయించిందని తెలిపారు. రూ.2.91 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్ రూ. 2లక్షల 91 వేల 159 కోట్లతో తెలంగాణ బడ్జెట్ ను రేవంత్ సర్కార్ ఈరోజు అసెంబ్లీలో ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. మూలధన వ్యయం రూ.33 వేల 487 కోట్లుగా ఉందని, రెవిన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లుగా ఉందని డిప్యూటీ సీఎం బట్టి పేర్కొన్నట్లు వీరయ్య గారు వెల్లడించారు. ఇది సంక్షేమ ప్రభుత్వమని, ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని వీరయ్య గారు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తోందన్నారు. రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వీరయ్య వెల్లడించారు.

# ఆవిష్కర్తల నుండి దరఖాస్తులు ఆహ్వానం : జిల్లా కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 25, ప్రజాజ్యోతి:**

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా వాక్ ఫర్ ఇన్నోవేషన్ ఆవిష్కకర్తల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఆగస్టు 3 వ తేదీ వరకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలని ఆయన తెలిపారు. ఇంటింటా ఇన్నోవేటర్ కు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని ఆయన అన్నారు. ప్రజల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహించినున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ప్రజల నుండి ఆవిష్కరణలను కోరడం జరుగుతుందని చెప్పారు. గ్రామీణ, విద్యార్థుల, వ్యవసాయ, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమ ఆవిష్కరణలు మొదలగు వాటి ఆవిష్కరణలు పంపాలని కలెక్టర్ తెలిపారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించి 6 వాక్యాలు, 2 నిమిషాల వీడియోను, ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం, జిల్లా పేరు తదితర వివరాలను తెలియచేస్తూ ★9100678543★ సెల్ నంబర్ కు వాట్సాప్ చేయాలని చెప్పారు.



ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 3 అని, వచ్చిన దరఖాస్తుల నుండి ఎంపిక చేసిన ఆవిష్కరణలు ఆగస్టు 15న ప్రదర్శనకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**ములకలపల్లి, జూలై 25, ప్రజాజ్యోతి:**



అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ గుట్టుగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు సున్నం రాజు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సీనియర్ జర్నలిస్టు మన తెలంగాణ రిపోర్టర్ శేషగిరిరావు గారు ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శేషగిరిరావు ను పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ ఎంపిపి గోలి వెంకట రమణ, అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకులు ఎసుపాక వెంకటేశ్వర్లు వారి నివాసాలకు వెళ్ళి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట జెడ్పిటిసి సున్నం నాగమణి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, రాజు, సత్య, తదితరులు పాల్గొన్నారు.